షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు   తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 240 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 30 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 240 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 31 july 2024 PAGES : 8 PRICE : 3/-

# ఎవరికి వారే!

- వైసీపీ, బీఆర్ఎస్ వ్యూహాలు ఎందుకు ఫెయిలవుతున్నాయి
- బంధ్లు ఓడలు అవుతుండడాన్ని చూస్తుంటాం
- రాజకీయాలు అంటేనే ఎన్నో ఒడిదుడుకులు.. మరెన్నో సవాళ్లు
- ఎప్పుడు ఎవరిని ఓటమిని వరిస్తుందో.. ఎవరికి గెలుపు వస్తుందో ఊహించడం తెలియదు
- ప్రజల అంచనాలను ఊహించడం కూడా చాలా కష్టం
- ఒక్కోసారి రాజకీయాల్లో కురువృద్ధులైనా.. యంగ్ స్టర్స్ చేతుల్లో ఓటమి పాలవుతుంటారు.
- బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, ఏపీలోని వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డిల వైఖరిపై తీవ్ర చర్చ
- కేటీఆర్ రాజకీయాలు కూడా జగన్ వలే ఆలోచన లేకుండా ఉంటున్నాయనే అభిప్రాయాలు




హైదరాబాద్

రాజకీయాల్లో ఒక్కోసారి ఓడలు బండ్లు అవుతాయి.. బండ్లు ఓడలు అవుతుండడాన్ని చూస్తుంటాం. రాజకీయాలు అంటేనే ఎన్నో ఒడిదుడుకులు.. మరెన్నో సవాళ్లు. ఎప్పుడు ఎవరిని ఓటమిని వరిస్తుందో.. ఎవరికి గెలుపు వస్తుందో ఊహించడం తెలియదు. ప్రజల అంచనాలను ఊహించడం కూడా చాలా కష్టం. ఒక్కోసారి రాజకీయాల్లో కురువృద్ధులైనా.. యంగ్ స్టర్స్ చేతుల్లో ఓటమి పాలవుతుంటారు. ఇంకొన్ని చోట్ల పలుకుబడి పనిచేస్తుంటుంది. లేదంటే చేసిన సేవా కార్యక్రమాలు గెలిపిస్తాయి. కొందరి మీద సానుభూతి వర్కవుట్ అవ్వడం చూస్తుంటాం. మొత్తానికి రాజకీయాల్లో కొనసాగాలంటే ఎత్తుగడలు వేయడంతోపాటు.. ప్రత్యర్థి ఆలోచనలకు ఒక మెట్టు పైకి ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన మాజీ ముఖ్యమంత్రులు, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, ఏపీలోని వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డిల వైఖరిపై తీవ్ర చర్చ నడుస్తోంది.తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించారు. మొదట్లో ఉద్యమ పార్టీగా ఆవిర్భవించిన టీఆర్ఎస్ ఆ తరువాత పూర్తిగా రాజకీయ పార్టీగానూ మారిపోయింది. అయితే.. ఉద్యమకాలంలో కేసీఆర్ పై ఉన్న - మిగతా3లో



## మూసీ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

- పేదవారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది
- అందరినీ కాపాడుకునే బాధ్యత తమ ప్రభుత్వానిది
- హైదరాబాద్‌ను వరల్డ్ బెస్ట్ సిటీగా మారుస్తాం
- మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్

మూసీ నిర్వాసితులకు న్యాయం చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. పేదల సొంతింటి కల నెరవేర్చుతామని అన్నారు. సొంతిల్లు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇవాళ(ఆదివారం) తెలంగాణ సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పేదవారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి శ్రీధర్‌బాబు మాటిచ్చారు. అందరినీ కాపాడుకునే బాధ్యత తమ ప్రభుత్వానిదని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హైదరాబాద్‌ను వరల్డ్ బెస్ట్ సిటీగా - మిగతా3లో



## వరద సాయం పట్టని కేంద్రం

- ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ
- "కేంద్రం చేసిందేమీ లేదు
- ఉత్తర బెంగాల్ మొత్తం జలదిగ్బంధంలో ఉంది
- ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ చాలా పెద్ద పెద్ద హామీలే ఇస్తారు, ఆ తర్వాత కనిపించరు

# ఆదాయంలో అనూహ్య మార్పు!

- ఆగస్టులో పన్నుల ద్వారా రూ.13,146 కోట్లు వసూలు
- జూన్‌లో రూ.12,190కోట్లు, జులైలో రూ.9,965 కోట్లు ఖజానాకు చేరాయి
- గత నెల జులైతో పోలిస్తే ఆగస్టులో ఆదాయం 30శాతానికి పైగా పెరిగింది.
- బడ్జెట్లో అంచనా వేసిన రూ.21వేల కోట్లలో పోలిస్తే వచ్చిన మొత్తం 11శాతమే



హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ఏంటి. అధికారంలోకి వచ్చే సమయానికి గత ప్రభుత్వం భారీగా అప్పులు వారసత్వంగా ఇచ్చి వెళ్లిందని కాంగ్రెస్ ఆరోపించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పైన శ్వేత పత్రం విడుదల చేసింది. ఎన్నికల హామీల అమలు వేళ..తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక నిర్వహణ భారంగా మారుతోంది. ఈ సమయంలోనే రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కాగ్ కు ఆదాయ, వ్యయ వివరాలను సమర్పించింది. ప్రభుత్వ నివేదిక తెలంగాణ ప్రభుత్వానికి ఆగస్టు నెలలో పన్ను ఆదాయం పెరిగింది. ప్రభుత్వం కాగ్ కు సమర్పించిన నివేదికలో ఆదాయ, వ్యయ వివరాలను వెల్లడించింది. ఆగస్టులో పన్నుల ద్వారా రూ.13,146 కోట్లు వసూలు కాగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఇదే అత్యధికంగా నిలిచింది. - మిగతా3లో



## అలా చేసుంటే.. పాక్‌కు పెద్ద ఆర్థిక ప్యాకేజీ ఇచ్చేవాళ్లం

- "మనం మిత్రులను మార్చగలం కానీ పొరుగువారిని మార్చలేం
- జమ్మూకశ్మీర్ అభివృద్ధి కోసం కేంద్రం నిధులు ఉస్తుంటే, పాకిస్థాన్ మాత్రం చాలాకాలంగా ఆర్థిక సాయాన్ని దుర్వినియోగం చేస్తోంది
- సొంతగడ్డపై ఉగ్రవాద ఫ్యాక్టరీని నడిపేందుకు ఇతర దేశాల నుంచి పాకిస్థాన్ డబ్బులు కోరుతోంది
- "టెర్రరిజంపై ఎప్పుడు విచారణ జరిపినా అందులో పాక్ ప్రమేయం కనబడుతూనే ఉంది



## నేపాల్‌లో వరదలు.. 112 మంది మృతి

- మరో 68 మంది గల్లంతయ్యారని అధికారుల వెల్లడి
- 54 ఏళ్ల తర్వాత రికార్డు వర్షపాతం నమోదు
- ఖాట్మండులో ఉప్పొంగుతున్న నదులు, ఇళ్లలోకి వరద

# బామ్మర్దికేమో అమృతం..! పేదలకు విషమా..!!



- రేవంత్ రెడ్డీ చూడు.. నీ ధన దాహం ఎంత పని చేస్తోందో
- రేవంత్ రెడ్డి రూ.1.50లక్షల కోట్ల ధన దాహానికి లక్షల మంది ప్రజలు నిరాశ్రయులు కాబోతున్నారు
- పేదల బతుకులతో ముఖ్యమంత్రి చెలగాటం ఆడుతున్నారు
- ప్రభుత్వం కూల్చివేతలు తట్టుకోలేక ప్రజలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు
- కూల్చివేతలతో ప్రజల గుండెలు పగిలిపోతున్నాయి.
- బామ్మర్దితో లీగల్ నోటీసు పంపితే.. నీ ఇల్లీగల్ దందాల గురించి మాట్లాడడం బంద్ చేస్తా అనుకుంటున్నావా..?

హైదరాబాద్

మూసీ పరివాహక ప్రాంత ప్రజల్ని తెలంగాణ సర్కార్ తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రూ.1.50లక్షల కోట్ల ధన దాహానికి లక్షల మంది ప్రజలు నిరాశ్రయులు కాబోతున్నారని ఆయన మండిపడ్డారు. పేదల బతుకులతో ముఖ్యమంత్రి చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం కూల్చివేతలు తట్టుకోలేక ప్రజలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని కేటీఆర్ ఆరోపించారు. రెక్కలు ముక్కలు చేసుకుని కట్టుకున్న ఇళ్లు కళ్లెదుటే కూల్చివేస్తుంటే ఆ బాధ ఎలా ఉంటుందో తెలుసా రేవంత్ రెడ్డి? అంటూ ప్రశ్నించారు. ట్విటర్ వేదికగా తెలంగాణ సర్కార్, సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.1.50లక్షల కోట్ల ధన దాహానికి ఒకటా రెండా హైదరాబాద్ నగరంలోని లక్షల మంది జీవితాలు చెల్లాచెదురవుతున్నాయి. నగరం రోదిస్తోంది. కూల్చివేతలతో ప్రజల గుండెలు పగిలిపోతున్నాయి. వారి ఇళ్లు చెదిరిపోతున్నాయి. ఆడబిడ్డల ఆవేదనలు, ఇంటి పెద్దల శాపనార్థాలతో నగరం రోదిస్తోంది. రెక్కలు ముక్కలు చేసుకుని కట్టుకున్న కుటీరాలను కన్నబిడ్డలకు ఇవ్వలేకపోతున్నామని తల్లిదండ్రులు - మిగతా3లో

# ఆరు గ్యారెంటీ లను అమలు చేయాలి

**...సిపిఎం ఆలేరు మండల కార్యదర్శి దూపటి వెంకటేష్**



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబరు 29:** తెలంగాణ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల లోని అన్ని పథకాలను అమలు చేయాలని సిపిఎం పార్టీ ఆలేరు మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో సీనియర్ నాయకులు బొమ్మ కంటి లక్ష్మినారాయణ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన మహాసభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 10నెలల అవుతున్నా ఎన్నికల హామీల్లో భాగంగా ఆరు గ్యారెంటీ లలో దాదాపు 418రకాల హామీలలో భాగంగా ఉచిత బస్సు సౌకర్యం పూర్తిగా అమలు చేశారే తప్పా మిగతావి అమలుకు నోచుకోక పోవడం దారుణమన్నారు. అలాగే రైతు రుణమాఫీ 31వేల కోట్ల రూపాయలని చెప్పి కేవలం 18వేల కోట్ల రూపాయలు మాత్రమే ఋణమాఫీ చేశారని అలాగే రెండు లక్షల రూపాయల రుణం తీసుకున్న రైతులకు కుటుంబ నిర్ధారణ పేరు చెప్పి ఇంతవరకు ఋణ మాఫీ చేయలేదని ఆరోపించారు. ఇండ్లు లేని వారికి ఇండ్లు ఇవ్వాలని నూతన రేషన్ కార్డులను సత్వరమే అందించాలని ఎన్నికల్లో హామీలు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ మహాసభలో నూతన కార్యదర్శిగా పిక్క గణేష్ ను సహాయ కార్యదర్శిగా కొండం సుధాకర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు నల్లమాస తులసయ్య లక్ష్మి నారాయణ గణేష్ గ్యార భాస్కర్ నిదిగొండ వాలి శ్రీనివాస్ రెడ్డి గ్యార అశోక్ సుధాకర్ రెడ్డి పొన్నాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వంద పడకలతో ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చిదిద్దాలి

**...సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్**



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబరు 29:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలతో తీర్చిదిద్ది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ అన్నారు. శనివారం సాయంత్రం ఆలేరు పట్టణంలోని కాటమయ్య బస్తీ సిపిఎం సబ్ శాఖ మహాసభలో ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఐసీయూ సెంటర్ ను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ రహదారి కి దగ్గరలో ఉండడమే కాక చుట్టుపక్కల అనేక ప్రాంతాల నుండి ప్రజలు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి రావటం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు తగిన విధంగా వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వ ఆసుపత్రి స్థాయి సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు చికిత్స కోసం వస్తున్న రోగులకు వైద్య సిబ్బంది కొరతతో తీవ్ర నిరాశకు గురి చేస్తుందన్నారు. వైద్య పరీక్షలకు సంబంధించిన నిపుణులు అందుబాటులో లేకపోవడం దురదృష్టకరమన్నారు. రోగులు గత్యంతరం లేక ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించడంతో అప్పుల పాలు అయ్యే దుస్థితి ఏర్పడిందని బాధను వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలు గా ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ను కోరారు. ఈ కార్యక్రమంలో మొరిగాడి రమేష్ గనగాని మల్లేష్ మొరిగాడి మహేష్ మొరిగాడి అశోక్ మొరిగాడి అంజయ్య రాజు దూసరి బిక్షపతి ఘనగాని కిష్టయ్య మోరిగాడి స్వరూప మంజుల ఐలి అంజమ్మ ఘనగాని భాగ్యమ్మ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## నాడు పెయింటర్ గా నేడు ప్రభుత్వ ఉద్యోగిగా హాస్టల్ వెల్ఫేర్ అధికారి గా ఉద్యోగం సాధించిన సాంగు మహేష్ యాదవ్



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 29:** నాడు పెయింటర్ గా నేడు ప్రభుత్వ ఉద్యోగిగా నియమితులైన అడ్డ గూడూరు మండలం జానకి పురం గ్రామానికి చెందిన సంగు నర్సమ్మ యాదగిరి ల దంపతుల కుమారుడు సంగు మహేష్ యాదవ్ సెప్టెంబరు 21 న వెలువడిన ఫలితాలలో హాస్టల్ వెల్ఫేర్ అధికారి గా సంగు మహేష్ యాదవ్ అర్హత సాధించారు. చిన్నప్పటి నుండి చదువులో చురుగ్గా ఉండి టెన్త్ ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించి ఇంటర్మీడియట్ పూర్తయిన తర్వాత కుటుంబ ఆర్థిక ఇబ్బందుల తో చదువు మానేసి హైదరాబాద్ నగరానికి వెళ్లి పెయింటర్ గా పని చేసుకుంటూనే డిగ్రీ బీఈడీ పూర్తి చేసి ప్రైవేటు కాలేజీలలో టీచింగ్ ట్యూషన్ చెప్పుకుంటూ ఉద్యోగానికి ప్రిపేర్ అయి అనేక ఉద్యోగాలు మిస్ అయినా పట్టు వదలకుండా చదువుకుంటూ కుటుంబ భారాన్ని మోస్తూ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా సంగు మహేష్ యాదవ్ సెలెక్ట్ కావడం చాలా సంతోషంగా ఉందని బాల్య మిత్రుడు జానకి పురం గ్రామానికి చెందిన ననుబోతు సైదులు ఆనందం వ్యక్తం చేశారు. ననుబోతు సైదులు మాట్లాడుతూ పెయింటర్ గా పని చేసుకుంటూ కుటుంబం భారం మరియు ఆర్థిక ఇబ్బంది తట్టుకొని ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ తన మిత్రుడు ఉన్నత స్థాయి హోదాలలో కొనసాగాలని కోరుకుంటున్నానని ఒక ప్రకటనలో తెలిపారు

## గ్రీన్ వుడ్ పాఠశాల లో ముందస్తు బతుకమ్మ వేడుకలు



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి సెప్టెంబర్ 29:** మహాదేవ్ పూర్ మండల కేంద్రం గ్రీన్ వుడ్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినిలు మహిళ వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలతో ఆడి పాడి అలరించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చీరల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ లో పూలతో పూజించే అరుదైన పండుగ ఈ బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పిల్లలు విద్యార్థులు మహిళలు అందరు కలిసి మెలిసి ఆడుతూ పాడుతూ తెలంగాణ సంస్కృతిని సంప్రదాయాలను ప్రపంచ దేశాలకు పరిచయం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహాదేవ్ పూర్ మండల విద్యాధికారి డి శంకరయ్య హాజరయ్యారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీర్ల శ్రీనివాసరెడ్డి డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొన్నారు.

## గంధమల్ల చెరువు వద్ద సేదతీరిన ఆలేరు కవులు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబరు 29:** కామారెడ్డిలో ఓ సాహిత్య కార్యక్రమంలో రచయిత ప్రముఖ వ్యాఖ్యాత డాక్టర్ పోరెడ్డి రంగయ్య తో పాటు రచయిత ప్రముఖ గాయకులు బండి రాజుల శంకర్ ఆదివారం పాల్గొని తిరుగు ప్రయాణంలో మార్గ మధ్యలో గల గంధమల్ల చెరువు వద్ద సేద తీరారు. సమాజానికి నూతనొత్తేజం ఇచ్చేందుకు ఇలాంటి వాతావరణం అనేక రచనలు చేసేందుకు దోహదపడుతుందని ఇద్దరు కవులు ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రతి అడుగు సేవ వైపు వేస్తున్న శ్రీ కృష్ణ యూత్ సభ్యులు





**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి సెప్టెంబరు 29:** శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం అపోలో హాస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు కు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్సీ ఎం ప్రభాకర్ రావు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ లు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే తమ అంతిమ లక్ష్యం అని,శ్రీ కృష్ణ యూత్ సభ్యులు ఎప్పుడు ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరారు. అనంతరం జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అవసరం ఉన్న అన్ని రకాల వైద్య సేవలను అందించాలని అందుకు మా వంతు సహకారం ఉంటుందని అపోలో హాస్పిటల్స్ డాక్టర్లను కలిసి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ నర్సింగరావు గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ గౌడ్,శ్రీ కృష్ణ యూత్ ప్రెసిడెంట్ అభిషేక్ గౌడ్ నియోజకవర్గ నాయకులు రాములు గౌడ్ కృష్ణ యాదవ్ శశాంక్ రావు రోహిత్ గౌడ్ వివేక్ గౌడ్ కృష్ణ గౌడ్ సురేష్ గౌడ్ సత్యజిత్ గౌడ్ దేవేందర్ ముదిరాజ్ అరవింద్ గౌడ్ అనంత రామ్ గౌడ్ మహేష్ గౌడ్ సయ్యద్ చాంద్ సుధీర్ కార్తిక్ సంగమేష్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రుణ మాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు**

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 29:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల రేపాక (డి )గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు ఈ మహాసభలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా శీలం శ్రీను ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ శాఖ మహసభ కు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు అవుతున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా రైతులందరికీ రుణ మాఫీ చేసి తీరుతామని చెప్పి ఇప్పుడు కొంత మేరకే చేసి కనీసం పూర్తి స్థాయిలో చేయలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని అన్నారు అదే విధంగా పంట సహాయాన్ని అందించడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం విఫలమైతుందని పండించిన పంటలు కోతలకు వస్తున్నాయి తప్పా సహాయాన్ని అందించడంలో ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తుందో రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నాం అయినా రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ల విషయంలో కూడా పూర్తిగా అలసత్వం వహిస్తూ ఇప్పటి వరకు పెన్షన్లు ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని అన్నారు తక్షణమే పెన్షన్లు విడుదల చేసి పూర్తిస్థాయిలో అందరికి అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వల్లంభట్ల శ్రీనివాసరావు,మ చిత్తలూరి మల్లయ్య చిత్తలూరి స్వామి తదితరులు పాల్గొన్నారు

## వాట్సాప్ గ్రూప్ ద్వారా మృతుని కుటుంబానికి 22,000/- రూపాయల ఆర్థిక సాయం



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 29:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల పరిధిలోని చౌళ్ల రామారం గ్రామానికి చెందిన రాయల సామేలు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. ఆదివారం మృతుని కుటుంబ సభ్యులకు గ్రామ వాట్సాప్ గ్రూపు సభ్యుల సహకారంతో 22,000/- వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆపదలో అండగా నిలిచిన గ్రామస్థులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ననుబోతు మల్లేష్ రాయల భాస్కర్ తలపాక మహేష్ మందుల మల్లేష్ కంబాల మల్లేష్ తోట కిష్టయ్య గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## 26వ వార్డులో ఇంటింటికి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి సెప్టెంబరు 29:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఆదివారం రోజున 26వ వార్డులో ఇంటింటికీ తిరిగి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు ప్రపంచ దేశాలలో శాంతి స్థాపనకై భగవంతుని ద్వారా పంపబడిన కాంతి రేఖ మానవత్వానికే దిక్సూచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపరచడానికి దేశ భక్తులు అందరూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వం స్వీకరించాలని నరేంద్ర మోదీ నాయకత్వానికి మరింత బలం చేకూర్చాలని దేశం అభివృద్ధి చెందడం లో మనం భాగస్వాములం కావాలని భావి తరాల భవిష్యత్తును సురక్షితం చేసుకోవడానికి మనమందరం మనవంతు ప్రోత్సాహాన్ని అందివ్వాలని కోరుతూ సభ్యత్వాలు చేయించారు ఈ కార్యక్రమంలో బిజెపి కోరుట్ల పట్టణ మాజీ అధ్యక్షుడు చిరుమల్ల ధనుంజయ్ బిజెపి కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వరద సాయం పట్టని కేంద్రం

**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్‌ను వరదలు ముంచెత్తుతుండటంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. వరద సాయం అందించడంలో కేంద్రం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోందంటూ తప్పుపట్టారు. తీవ్ర వరద ప్రభావాన్ని ఎదుర్కొంటున్న ఉత్తర బెంగాల్‌లో ఆదివారం పర్యటించేందుకు బయలు దేరుతూ మీడియాతో మమతా బెనర్జీ మాట్లాడారు. 'కేంద్రం చేసిందేమీ లేదు, ఉత్తర బెంగాల్ మొత్తం జలదిగ్బంధంలో ఉంది. పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు అక్కడకు వెళ్తున్నాను. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ చాలా పెద్ద పెద్ద హామీలే ఇస్తారు, ఆ తర్వాత కనిపించరు. " అంటూ కేంద్రంపై సీఎం మండిపడ్డారు. నేపాల్ నుంచి విడుదలైన 5 లక్షల క్యూసెక్కుల కోసీ నదీ జలాలతో రాష్ట్రంలోని అనేక ప్రాంతాలు జలవిలయంలో చిక్కుకున్నాయని ఆరోపించారు. కూచ్ బెహర్, జల్పాయిగురి తదితర జిల్లాలు వరద ప్రభావానికి గురయ్యాయని చెప్పారు. దక్షిణ బెంగాల్‌లోని ఏడు జిల్లాల్లో తాను పర్యటించానని, దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ డ్యామ్‌ల వద్ద డ్రెడ్జింగ్ చేయడంలో కేంద్రం విఫలం కావడంతో బెంగాల్‌లోని పలు జిల్లాలు వరదల్లో చిక్కుకున్నాయని ఆరోపించారు. దీనికి డీవీసీనే బాధ్యత వహించాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని, రాష్ట్ర యంత్రాంగం సహాయక కార్యక్రమాల్లో ముమ్మరంగా పాల్గొంటోందని చెప్పారు. చీఫ్ సెక్రటరీని నార్త్ బెంగాల్‌కు పంపామని, అక్కడి ప్రజలందర్నీ శనివారం రాత్రి సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. తాను కూడా అక్కడకు చేరుకుని అధికారులతో సమీక్ష జరిగిన తర్వాత మరింత సమాచారాన్ని తెలియజేస్తానన్నారు.

## నేపాల్‌లో వరదలు.. 112 మంది మృతి

భారీ వర్షాలతో నేపాల్ వణికిపోతోంది.. నదులు ఉప్పొంగి గ్రామాలు, పట్టణాలను ముంచేశాయి. దేశ రాజధాని ఖాట్మండులో పలు కాలనీలు జలమయంగా మారాయి. వరదలు ముంచెత్తడం, కొండచరియలు విరిగిపడడంతో 24 గంటల వ్యవధిలోనే 112 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో వంద మందికి పైగా గాయపడగా.. 68 మంది గల్లంతయ్యారు. మృతుల సంఖ్య మరింత పెరగవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఒక్కరోజే నేపాల్ లో రికార్డు వర్షపాతం నమోదైంది. గడిచిన 54 ఏళ్లలో ఎన్నడూ కురవనంత వర్షం ఒక్కరోజే కురిసిందని అధికారులు చెప్పారు. ఏకంగా 323 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందన్నారు. వర్షాలు, వరదలకు దేశవ్యాప్తంగా 4.12 లక్షల ఇళ్లు ప్రభావితం అయ్యాయని వివరించారు. ఖాట్మండు చుట్టుపక్కల ప్రాంతాల్లోని నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయని తెలిపారు. వరదలకు పలు ఇళ్లు కూలిపోగా రహదారులు కొట్టుకుపోయాయని చెప్పారు. వీటికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

## 8 మంది రెబల్స్‌పై బీజేపీ వేటు

**ఛండీగఢ్:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో రెబల్స్ బెడద బీజేపీకి సైతం తప్పలేదు. ఎనిమిది మంది తిరుగుబాటు నేతలను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్టు బీజేపీ ఆదివారంనాడు ప్రకటించింది. వీరిలో ఇద్దరు మాజీ మంత్రులు కూడా ఉన్నారు. అక్టోబర్ 5న జరుగనున్న ఎన్నికల్లో వీరంతా స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగడంతో పార్టీ ఈ క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. ఆరేళ్ల పాటు వీరిని పార్టీ నుంచి బరిష్కరిస్తున్నట్టు బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు మోహన్ లాల్ బదోలి ప్రకటించారు. తక్షణం ఆ ఆదేశాలు అమల్లోకి వచ్చినట్టు తెలిపారు. పార్టీ బహిష్కరణ వేటుపడిన మాజీ మంత్రుల్లో రంజిత్ చౌతాలా, సందీప్ గార్గ్ ఉన్నారు. తనకు టిక్కెట్ నిరాకరించడంతో రంజిత్ చౌతాలా పార్టీని విడిచిపెట్టగా, ముఖ్యమంత్రి నయబ్ సింగ్ సైనిపై సందీప్ గార్గే పోటీకి దిగడంతో ఆయనపై వేటుపడింది. తక్కిన వారిలో అస్సాంథ్ సీటులో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన రామ్ శర్మ, గనౌర్ నుంచి పోటీలో ఉన్న దేవేందర్ కద్యాన్, సఫిడో నుంచి బరిలో ఉన్న మాజీ మంత్రి బచన్ సింగ్ ఆర్య, మెహం నుంచి పోటీ చేస్తున్న రాధా అహ్లావత్, గురుగావ్ నుంచి పోటీ పడుతున్న నవీన్ గోయెల్, హథిన్ నుంచి పోటీలో ఉన్న కెహర్ సింగ్ రావత్ ఉన్నారు. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 1న జరగాల్సిన హర్యానా అసెంబ్లీ ఎన్నికలు వివిధ పార్టీల విజ్ఞప్తి మేరకు అక్టోబర్ 5వ తేదీకి ఎన్నికల కమిషన్ వాయిదా వేసింది. హర్యానాతో పాటు జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను అక్టోబర్ 8న ప్రకటిస్తారు.

## 'కుంభమేళాలో భారీగా గంజాయి సేవిస్తారు'.. గంజాయిని చట్టబద్ధం చేయాలన్న ఎంపీపై కేసు

లక్నో: ఒక ఎంపీ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. కుంభమేళాలో భారీగా గంజాయి సేవిస్తారని అన్నారు. ఈ నేపథ్యంలో గంజాయిని చట్టబద్ధం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఆ ఎంపీపై కేసు నమోదైంది. (%ఝుంవ ూస్త్రుఱఅర్ ్రూ వీూ%) ఉత్తరప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. అఖిలేష్ యాదవ్ నేతృత్వంలోని ప్రధాన ప్రతిపక్షమైన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ)కి చెందిన ఘాజీపూర్ ఎంపీ అఫ్జల్ అన్సారీ ఇటీవల మీడియాతో మాట్లాడారు. కుంభమేళాలో పెద్ద మొత్తంలో గంజాయి సేవిస్తారని తెలిపారు. గంజాయితో నిండిన గూడ్స్ రైలు మొత్తం కూడా కుంభమేళాకు సరిపోదని ఎద్దేవా చేశారు. మతపరమైన కార్యక్రమాలు, పండుగల సమయాల్లో గంజాయిని 'ప్రసాదం'గాను వినియోగిస్తారని అన్నారు. ఈ నేపథ్యంలో గంజాయిని చట్టబద్ధం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా, ఎస్పీ ఎంపీ అఫ్జల్ అన్సారీ వ్యాఖ్యలపై సాధువులు, హిందూ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడంతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేశాయి. ఈ నేపథ్యంలో ఘాజీపూర్ పోలీసులు స్పందించారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) లోని సంబంధిత సెక్షన్ల కింద ఎస్పీ ఎంపీ అఫ్జల్ అన్సారీపై కేసు నమోదు చేశారు.

# సుధా రెడ్డి ఫౌండేషన్ నేతృత్వంలో బెస్ట్ క్యాన్సర్ అవగాహన పింక్ పవర్ రన్










ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి సెప్టెంబరు 29:** బ్రెస్ట్ క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు సుధా రెడ్డి ఫౌండేషన్ నేతృత్వంలో గచ్చిబౌలి స్టేడియం వేదికగా జరిగిన 'పింక్ పవర్ రన్' కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి తో కలిసి పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన పిఏసి చైర్మన్ ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి సాధికారత తో పాటు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళల ఆరోగ్యమే కుటుంబాలకు బలమని సమాజ శ్రేయస్సుకు అదే పునాది అన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణ సంక్షేమం కోసం మరిన్ని ఆసుపత్రులు నిర్మిస్తామని సంబంధిత వ్యవస్థలను బలోపేతం చేస్తామని తెలిపారు.పక్షి ఆకృతిలో అతి పెద్ద మానవహారంగా ఏర్పడిన వాలంటీర్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ బ్రెస్ట్ క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు సుధా రెడ్డి ఫౌండేషన్ నేతృత్వంలో ఈ రోజు పింక్ పవర్ రన్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని , అభినందించదగ్గ విషయం అని ప్రజలలో విస్తృతంగా అవగహన కల్పించాలని మహిళలకు మనోధైర్యం కల్పించి వారిలో మానసిక స్థైర్యాన్ని నింపాలని ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదే విధంగా మహిళలు తమ కుటుంబాన్ని చూసుకుంటూ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు మరియు ప్రతి సంవత్సరం అనేకమంది క్యాన్సర్ తో జీవిత యుద్ధంలో ఓడిపోతున్నారు. అతిపెద్ద సవాలు ఏమిటంటే చాలా మంది ఆలస్యంగా గుర్తిస్తారు వారు చికిత్స చేయలేని లేదా చికిత్స చేయడం కష్టంగా మారే దశకు చేరుకుంటారు. భారతదేశంలో, రొమ్ము క్యాన్సర్ అనేది అత్యంత సాధారణ క్యాన్సర్ మహిళలలో వచ్చే వాటిలో 1/4వ వంతు ఈ వ్యాధి బారిన పడుతున్నారు.పశ్చిమ దేశాలతో పోలిస్తే భారతదేశంలో మహిళలకు చిన్న వయస్సులోనే ఈ వ్యాధి బారిన పడుతున్నారని డాటా చూపిస్తుంది. రొమ్ము క్యాన్సర్ తో బాధపడుతున్న మహిళల్లో 90 శాతం మందికి క్యాన్సర్ కుటుంబ చరిత్ర లేదని పరిశోధనలు తెలియజేస్తున్నాయి. అవగాహన లేకపోవడం, భయం, సామాజిక అపోహలు, ఆర్థిక పరిస్థితులు రొమ్ము క్యాన్సర్ యొక్క ప్రాబల్యాన్ని ప్రభావితం చేసే వివిధ కారణాలు గా చెప్పవచ్చు అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహన్ రెడ్డి ఎర్రగడ్డ శ్రీనివాస్ యాదవ్ రఘునాథ్ యాదవ్ మంత్రి ప్రగడ సత్యనారాయణ వివిధ శాఖల ఉన్నతాధికారులు పలువురు వైద్యులు సుధా రెడ్డి ఫౌండేషన్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పరిహారం.. బ్యాంకుల పాలు

**విజయవాడ :** బుడమేరు వరదల్లో సర్వం కోల్పోయిన బాధితుల్ని ఆదుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం పరిహారాన్ని ప్రకటిస్తే అది కాస్త బ్యాంకుల పాలవుతోంది. గత రెండ్రోజులుగా ఏపీ ప్రభుత్వం ఆధార్ కార్డుతో లింకైన బ్యాంకు ఖాతాలకు పరిహారాన్ని చెల్లిస్తోంది. ఈ క్రమంలో కొందరు వరద బాధితుల పరిహారాన్ని బ్యాంకులు తమ పాత బాకీల్లో జమ చేసుకుంటున్నాయి. మైనస్ అకౌంట్లలోఉన్న నగదును బ్యాంకులు మళ్లించుకుంటుండంతో బాధితులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. వరద బాధితుల నష్టం గణించినపుడు ఇచ్చిన బ్యాంకు అకౌంట్ ఒకటైతే ఆ ఇంట్లో ఎవరి అకౌంట్లో మైనస్ ఖాతా ఉంటే ఆ ఖాతాలకు నగదు బదిలీ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. దీంట్లో బాధితులు లబోదిబోమంటున్నారు. కుటుంబంలో డిబిటి మ్యాపింగ్ ఉన్న ఖాతాలకు పరిహారం జమ చేస్తున్నట్టు బ్యాంకులు చెబుతున్నాయి. కొందరికి ఇనాక్టివ్ ఖాతాలు, ఆధార్ కేవైసీ కానీ ఖాతాలకు కూడా పరిహారం జమైన ఉదంతాలు వెలుగు చూశాయి. బుడమేరు వరదల్లో ముంపుకు గురైన బాధితులకు పరిహారాన్ని ఏపీ ప్రభుత్వం చెల్లించింది. ఈ క్రమంలో పలు జాతీయ బ్యాంకులు, ప్రైవేట్ బ్యాంకులు ఈ మొత్తాన్ని పాతబకాయిలు, మైనస్ అకౌంట్లలో జమ చేసుకుంటున్నాయి. బుధవారం నుంచి నగదు చెల్లింపులు మొదలు కావడంతో లబ్దిదారులు బ్యాంకులకు క్యూ కడుతున్నారు. ఈ క్రమంలో ఆ ఖాతాల్లో నగదు పడినా వెంటనే బ్యాంకులకు ఆటోమెటిక్ డెబిట్ కావడంతో తామేమి చేయలేమని సిబ్బంది చేతులెత్తేస్తున్నారు.సర్వం కోల్పోయిన బాధితులకు పరిహారం అందకుండా బ్యాంకులు చేయడంపై బాధితులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. నగదు రాకపోవడంతో బ్యాంకుల వద్ద బాధితులు ఉసురుమంటూ వెనుదిరుగుతున్నారు.ఆధార్ బేస్డ్ పేమెంట్స్ పద్ధతిలో ప్రత్యక్ష నగదు బదిలీ పద్ధతిలో పరిహారాన్ని ఏపీ ప్రభుత్వం చెల్లించింది. పరిహారం నగదు విషయంలో బ్యాంకులకు సరైన మార్గదర్శకాలు లేకపోవడంతో ఈ సమస్యలు తలెత్తాయి. కెనరా బ్యాంకు ఖాతాదారులకు ఈ సమస్యలు ఎక్కువగా ఎదురైనట్టు బాధితులు ఆరోపిస్తున్నారు.బుడమేరు వరద బాధితులకు పరిహారం చెల్లింపు కొనసాగుతోంది. గురువారం సాయంత్రానికి దాదాపు 536.28కోట్ల రూపాయల పరిహారాన్ని ముంపు బాధితుల ఖాతాలకు ఆధార్ బేస్డ్ చెల్లింపుల ద్వారా నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో చేపట్టారు. గురువారం సాయంత్రానికి మొత్తం 3,71, 302మందికి పరిహారం చెల్లింపుకు ఏర్పాట్లు చేసినట్టు రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా హిందుస్తాన్ టైమ్స్‌కు




తెలిపారు.మరో రూ.10.69కోట్ల రుపాయల చెల్లింపులు సాంకేతిక కారణాలతో నిలిచిపోయాయన్నారు. 16668మంది బాధితులకు టెక్నికల్ ఇష్యూస్ వల్ల పరిహారం చెల్లింపు జరక బ్యాంకు ఖాతాలకు తిరిగి వచ్చాయని వివరించారు. మొత్తం 3,54,634మంది బాధితులకు రూ. 525.59కోట్ల రుపాయల్ని వారి బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. మిగిలిన వారికి కూడా చెల్లింపులు కొనసాగుతాయని వివరించారు. నగరంలోని వివిధ దశల్లో చేపట్టిన వరద నష్టం గణనలో పలు కుటుంబాలు తమకు పరిహారం అవసరం లేదని పేర్కొన్నాయి. ఇలాంటి కుటుంబాలు దాదాపు 80వేల వరకు ఉండొచ్చని సిఎంఓ కార్యాలయ వర్గాలు తెలిపాయి. వరదల్లో ప్రధానంగా ఒక అంతస్తులోపు మాత్రమే నివాసాలు ఉన్న వారికి ఎక్కువ నష్టం వాటిల్లింది. రెండో అంతస్తు ఉన్న వారికి వరద ముంపుకు గురి కాలేదు. మొదటి అంతస్తులోపు ఉన్న వారికి రూ.25వేలు, మొదటి అంతస్తు ఆపై ఉన్న వారికి రూ.10వేల పరిహారం ప్రభుత్వం ప్రకటించింది. ద్విచక్ర వాహనానికి రూ.3వేలు, ఆటోకు రూ.10వేలు చెల్లించారు. దుకాణాలు, పశువులు, కోళ్లు ఇలా అన్నింటికి లెక్క కట్టి పరిహారం చెల్లించారు. వరద నష్టం గణనలో పలు కుటుంబాలు తమకు ఎలాంటి నష్టం జరగలేదని, పరిహారం అవసరం లేదని పేర్కొనడాన్ని అధికారులు గుర్తించారు. ఇలాంటి కుటుంబాలు 80వేల వరకు ఉండొచ్చని, వరద నష్టం చెల్లింపు పూర్తైన తర్వాత పూర్తి వివరాలను వెల్లడించనున్నారు.

### రుణాలు కింద జమవద్దు : కలెక్టర్

లబ్ధిదారులు బ్యాంకుల నుంచి ఇప్పటికే ఏవిధమైన రుణాలునైనా తీసుకొని ఉంటే జమచేసిన ఆర్థిక సహాయాన్ని రుణం కింద జమచేసుకోవద్దని సూచించారు. సర్వం కోల్పోయి ఎన్నో ఆర్థిక మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులను మానవతా దృక్పథంతో ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఈ విషయంలో బ్యాంకుల భాగస్వామ్యం అవసరమన్నారు. జమచేసిన సొమ్ము ఆటోమేటిక్‌గా రుణ తిరిగి చెల్లింపు కింద కట్ అయినట్లు గుర్తిస్తే ఆయా బ్యాంకు అధికారులు లబ్ధిదారులకు సమాచారమందించాలన్నారు. తిరిగి వారికి నగదు రూపంలో ఆర్థిక సహకారాన్ని అందించి వారు ఇబ్బందుల నుంచి బయటపడేయడంలో సహకరించాలని కలెక్టర్ సృజన బ్యాంకు అధికారులకు సూచించారు. దీనిపై కలెక్టర్ సూచనలను పరిగణనలోకి తీసుకొని తప్పనిసరిగా ఆర్థిక సహాయం బాధితులకు అందేలా చర్యలు తీసుకుంటామని బ్యాంకర్లు చెప్పారు. లబ్ధిదారులకు సహకరించడంలో బ్యాంకర్లు ముందుంటామని తెలిపారు

## కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ రాజీనామా చేయాలి : కాంగ్రెస్ నేత అభిషేక్ సింఘ్వీ డిమాండ్



ఎలక్టోరల్ బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని సర్వోన్నత న్యాయస్థానం తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. బాండ్ల పేరుతో స్కామ్ జరిగిందన్న ఆరోపణలపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాపై కేసు నమోదైంది. ఈ క్రమంలో అధికార పార్టీపై కాంగ్రెస్ మరోసారి విరుచుకుపడింది. ప్రజాస్వామ్యాన్ని నిర్వీరం చేసినందుకు ఆర్థిక మంత్రి రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సిట్ ద్వారా మొత్తం ఎలక్టోరల్ బాండ్ స్కీమ్‌పై విచారణ జరిపించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా డబ్బు వసూలు చేసేందుకు నాలుగు పద్ధతులను బీజేపీ ఉపయోగి స్తోందని కాంగ్రెస్ నేతలు అభిషేక్ సింఘ్వీ ఆరోపించా రు. గతేడాది కాలంలో మీడియా ఎలక్టోరల్ బాండ్లపై అనేక కథనాలు, పేర్లను ప్రచురించాయని తెలిపారు. చాలా కేసుల్లో మొదటి దర్యాప్తు సంస్థలు కంపెనీలపై దాడులు చేశాయని.. ఆ తర్వాత ఆయా కంపెనీలు చాలా ఎలక్టోరల్ బాండ్లు కొనుగోలు చేశాయన్నారు. బాండ్ల కొనుగోలు తర్వాత కేసుల దర్యాప్తు వేగం మందగించినట్లు కనిపించిందని ఆరోపించారు. రూ.100కోట్ల మూలధనం లేని కంపెనీలు రూ.500 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేయడం చూశామన్నారు. ఎలక్టోరల్ బాండ్ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయడమే నాలుగో అంశం సింఘ్వీ అన్నారు. ఏదైనా కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలనే నిబంధన ఉందని.. కేసు ప్రాథమిక దర్యాప్తు ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోర్టు ఆదేశించిందన్నారు. ఇదిలా ఉండగా.. శనివారం బెంగళూరు కోర్టు ఆదేశాల మేరకు ఎలక్టోరల్ బాండ్ల విషయంలో నిర్మలా సీతారామన్‌తో పాటు పలువురిపై కేసు నమోదైంది. ఈడీ అధికారులు, రాష్ట్ర, జాతీయ స్థాయి బీజేపీ నేతల పేర్లు సైతం ఉన్నారు. ఈ 384, 120బీ, 34 కింద పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఎఫ్ఐఆర్‌లో కర్ణాటక బీజేపీ చీఫ్ బీవై విజయేంద్ర, ఆ పార్టీ నేత నళిన్ కుమార్ కటీల్ పేర్లు ఉన్నాయి. ఎలక్టోరల్ బాండ్ల ముసుగులో దోపిడీకి పాల్పడ్డారని, రూ.8వేలకోట్లకు పైగా వసూలు చేశారని జనాధికార సంఘర్ష్ పరిషత్ కో చైర్మన్ ఆదర్శ్ ఆర్ అయ్యర్ ఫిర్యాదు చేశారు. ఈడీ అధికారుల మద్దతుతోనే రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రయోజనాల కోసం వేలకోట్లు దోపిడీ చేసినట్లు ఆయన ఆరోపించారు.

# దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో
# అంతులేని అక్రమ నిర్మాణాలు

**తమ విధులను మర్చిపోతున్న టౌన్ ప్లానింగ్ యంత్రాంగం**
**గల్లీకో భవనం వార్డు కో షెడ్డు అంతులేని అక్రమ సంపాదన**
**అందినకాడికి దండుకుంటున్న అవినీతి అధికారులు, చేతివాటం చూపిస్తున్న చైన్ మెన్లు**
**ఇకనైనా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకుంటారా? లేదా..?**






**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 29** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో అంతులేని అక్రమ నిర్మాణాలు ఆజ్యం పోసు కుంటున్నాయి. గండి మైసమ్మ, దుండిగల్, మల్లంపేట, సింహపురి కాలనీ లలో జోరుగా అనుమతులు లేని బహుళ అంతస్తులు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. ఇంత జరుగుతున్నా స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడకుండా అందిన కాడికి దోచుకుంటూ తమ విధులను సైతం మర్చిపోతున్నారు. ఇదే విషయమై కొందరు సామాజిక కార్యకర్తలు ఫిర్యాదులు చేయగా మేం చర్యలు తీసుకుంటామంటూ ఉత్తుత్తి మాటలు చెప్పటం తప్ప వీరు చేసిందేమీ లేదంటున్నారు స్థానిక ప్రజలు. దుండిగల్, గండి మైసమ్మ పరిసర ప్రాంతాలకు చైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి అక్రమ నిర్మాణ దారులకు వత్తాసు పలుకుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. మరో పక్క 5 అంతస్తుల భవన నిర్మాణం ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా వెలుస్తున్నా స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు వెళ్ళి కూల్చివేతలు చేయడం గానీ, కేసులు నమోదు చేయడం గానీ చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. మరో పక్క దుండిగల్ ఔటర్ రింగ్ రోడ్ పక్కనే వున్న సుందర చైతన్య ఆశ్రమం పక్కనే ఎలాంటి అనుమతులు లేకుండా భారీ కమర్షియల్ షెడ్డు నిర్మాణం చేపడుతు అధికారులకు సవాల్ చేస్తూ నిర్విరామంగా షెడ్డు నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారు. ఇక్కడి టౌన్ ప్లానింగ్ అధికారుల, కమిషనర్ పనితీరు ఎలా ఉందో దీన్ని బట్టి అర్థమవుతుంది. గత కొద్ది రోజుల క్రితం మల్లంపేటలో అక్రమ నిర్మాణాలపై పంజా విసిరిన స్థానిక మున్సిపల్ కమిషనర్ తన కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవటంలో ఎందుకు విఫలమౌతున్నారో వారికే తెలియాలి. దీనికి అంతటికీ ప్రధాన కారణం దుండిగల్, డీ. పోచంపల్లి పరిధిలో వెలుస్తున్న అక్రమ నిర్మాణదారులతో ఇక్కడి టౌన్ ప్లానింగ్ చైన్ మెన్ తెరచాటు భాగోతం నడిపిస్తున్నటు బాహాటంగానే తెలుస్తుంది. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో వెలుస్తున్న అనుమతులు లేని భవన నిర్మాణాలు, కమర్షియల్ షెడ్ లపై చర్యలు తీసుకోవాలని పలువురు స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




















On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com